
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 24 జూన్ 2024
5
చిత్తూరు



కొ(తి)నలేం.!



- ఆకాశానంటుతున్న కూరగాయల ధరలు
- ఘాటెక్కిన ఉల్లి
- సామాన్యులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-పూతలపట్టు: కూరగాయల ధరలు కొండెక్కాయి. 50శాతం ధరలు పెరగడంతో సామాన్యులు కొనలేని స్థితికి చేరారు. ప్రస్తుత వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు అకాల వర్షాల కారణంగా కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ కారణంగా దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడంతో ధరల పెరుగుదల అనివార్యమైంది. ప్రస్తుతం అన్ని కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. గత రెండు వారాల నుంచి పెరుగుదలలో వ్యత్యాసం కనిపిస్తోంది. ఉత్పత్తి తగ్గిపోవడంతో రవాణా నిలిచిపోవడం కొందరు కృత్రిమ కొరతను సృష్టించటం వలన కూడా కూరగాయల ధరలు పెరగడానికి కారణమయ్యాయి.

పెరిగిన ధరలు ఇలా..

ప్రస్తుతం కూరగాయలను మధ్యతరగతి కుటుంబాలు కొనలేని పరిస్థితి. వంకాయలు కేజీ రూ.90 నుంచి రూ.100 వరకు ఉంది. బీరా రూ.80, బెండ రూ.60, చిక్కుళ్ళు రూ.80, దొండ రూ.80, కాకర రూ.90, టమోటా రూ.50 అనప రూ.80, క్యాబేజీ రూ.80, బంగాళదుంప రూ.80, బీన్స్ రూ.100 ఇలా ముట్టుకుంటే షాక్ కొడుతోంది. ఈ ధరలను చూసి సామాన్య, మధ్య తరగతి ప్రజలు లబోదిబోమంటున్నారు.

ఘాటెక్కిన ఉల్లి

శాఖాహారమైన మాంసాహారమైన ప్రతి ఇంట్లో ఉల్లి తప్పనిసరిగా ఉండాల్సిందే. ఇలాంటి ఉల్లికి డిమాండ్ బాగా పెరిగింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఉల్లిపాయలు వస్తున్నాయి. ఇక్కడ రబీలో వేసి ఉల్లి పంటలు అకాల వర్షాలకు దెబ్బతిన్నాయి. దీంతో 50శాతం వరకు దిగుబడులు తగ్గిపోవడంతో ధరలు ఘనంగా పెరుగుతున్నాయి. రెండు వారాల కిందట వరకు కిలో రూ.20 నుంచి రూ.25 మధ్య ఉండగా ఒక్కసారిగా రూ.50 చేరుకుంది గ్రేడింగును బట్టి ధరలు నిర్ణయిస్తున్నారు. రెండో రకం ఉల్లి రూ.35 ఉండగా మొదటి రకం ధర రూ.50 వరకు ఉంది. మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారాలు చెబుతున్నారు.

డిమాండ్ పెరగడం మార్కెట్లకు సరుకు అంతంత మాత్రమేనే ఉందని.. వ్యాపారులు చెబుతున్నారు. వీటి ప్రభావంతో వ్యాపారాలు అంతంతమాత్రంగానే నడుస్తున్నాయని వాపోతున్నారు. కొత్త పంట మార్కెట్‌కు వచ్చే వరకు ఇదే పరిస్థితి కొనసాగుగా వచ్చునని చెబుతున్నారు.


మరింత పెరిగే అవకాశం..

రైతు బజారు నుంచి గల్లి దుకాణాల వరకు కూరగాయల ధరలు కాక పుట్టిస్తున్నాయి. దాదాపు అన్ని రకాల ధరలు మండిపోతున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు నష్టాలను సరిచూడాల్సివచ్చింది. పంట దెబ్బతినడంతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఏ కూరగాయల రేటు చూసిన రూ.80 పైగానే ఉంది. దీంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు కూరగాయలు కొనేందుకు జంకుతున్నారు. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. కూరగాయలు లేకుండా పూట గడవని పరిస్థితిలో వాటి ధరలు ఆకాశాన్ని అంటడంతో కిలో కొనాలన్నా వారు అర కిలోతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

అందని పౌష్టికాహారం..

ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ చార్జీలు సరిపోని పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందడం లేదు. మరోవైపు కూరగాయల ధరలు రెట్టింపు కావడంతో సంక్షేమ విద్యార్థులు మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నారు. మెనూ చార్జీలను పెంచకపోవడం.. మరోవైపు పెరిగిన కూరగాయల ధరలతో కొందరు వార్డెన్లు సతమతమవుతున్నారు. కొన్నిచోట్ల చేసేదేమీ లేక కూరగాయల్లో నాణ్యత తగ్గిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రేపు కుప్పంకు సీఎం రాక



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సీఎం చంద్రబాబు కుప్పంలో ఈ నెల 25, 26 తేదీల్లో పర్యటించనున్నట్లు కలెక్టర్ షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పర్యటన వివరాలు ఇలా..

25న..

మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు కుప్పం పిఈఎస్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారన్నారు. అనంతరం మధ్యాహ్నం 12.55గంటలకు శాంతిపురం మండలంలోని జల్లిగానిపల్లి, 1.35గంటలకు చిన్నారిదొడ్డి వద్ద ఉన్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువను పరిశీలించి ఆర్అండ్‌బి అతిథి గృహం చేరుకుంటారు. అక్కడి నుంచి 3గంటలకు కుప్పం ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభలో పాల్గొని తిరిగి ఆర్అండ్‌బి అతిథి గృహంకి చేరుకుంటారు. సాయంత్రం 4.40గంటలకు పార్టీ నేతలతో సమావేశమవుతారు. అక్కడే రాత్రి బస

26న..

బుధవారం కుప్పం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఉదయం 10.30గంటలకు ప్రజల నుంచి వినతుల స్వీకరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు కుప్పం పిఈఎస్ మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కుప్పం నియోజకవర్గ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొంటారన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.40గంటలకు పిఈఎస్ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో పార్టీ శ్రేణులతో సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 4.10గంటలకు అక్కడే ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి బెంగళూరు బయలుదేరి వెళతారని కలెక్టర్ తెలిపారు.

ఏర్పాట్లలో అధికారులు



ఏర్పాట్లును పరిశీలిస్తున్న జేసీ, ఎస్పీ

సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జేసీ శ్రీనివాసులు, ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. ఆదివారం వారు కుప్పం పిఎఎస్ మెడికల్ కళాశాలలో ఏర్పాట్లును పరిశీలించారు. హెలిప్యాడ్, జల్లిగానిపల్లి, చిన్నారిదొడ్డిలో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ, తదుపరి ఆర్ అండ్‌బి అతిథి గృహం, కుప్పం బస్టాండ్ కూడలి వద్ద బహిరంగ సభకు ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీఎం కాన్వా య్‌కి సంబంధించిన రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, హెలి ప్యాడ్ నిర్మాణం చుట్టూ బ్యారికేడ్ల ఏర్పాట్లు, సీఎం ప్రసంగించే సభా వేదిక, ప్రజలు లోపలకి వచ్చే/పోయే మార్గాలు, వివిఐపిలు, విఐపి వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద బందోబస్తు, హంద్రీ నీవా కాలువ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డ్వామా పిడి రాజశేఖర్, పిఆర్, ఆర్అండ్‌బి ఎస్ఈలు చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు, ఆర్డీఓలు శ్రీనివాసులు, మనోజ్ రెడ్డి, చిన్నయ్య, వెంకటరెడ్డి, కుప్పం డీఎస్పీ శ్రీనాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేద్దాం..

- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

ప్రజాశక్తి-రామకుప్పం: టిడిపి అధినేత, సీఎం చంద్రబాబు కుప్పం పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఆనంద రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద టీడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్‌బాబు, నరసింహులు, ఆంజనేయ రెడ్డి, మునిస్వామి, రామ్మూర్తి, నారాయణ చారి, చిన్ని కృష్ణ, చలపతి, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: భారతీయ న్యాయ శాఖ నూతన చాట్టాలపై జిల్లా న్యాయది.కారులు పూర్తి అవగాహన పెంచుకో వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జెడ్పీ సమా వేశం హాల్‌లో విశ్రాంత జిల్లా జడ్జి జి.వి. కృష్ణయ్య, నల్సా యూనివర్సిటీ ప్రొఫెసర్ చరణ్ తేజ్‌లతో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన జిల్లా న్యాయధికారులకు భారతీయ నాగరిక సురక్ష సంహిత-2023, భారతీయ సాక్ష్య అదీహినియం 2023, న్యూ క్రిమినల్ చట్టాలపై రెండోవ రోజు వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లో భారత న్యాయ శాఖ కొత్త చట్టాలు తీసుకురావడంతో పాటుగా కొన్ని చట్టాలకు పేర్లు మార్చుస్తూ, శిక్ష, జరిమానాలు పెంచడం జరిగిందని, భారతీయ న్యాయ శాఖ చట్టం- 2023 ఇది పూర్వం ఇండియాన్ పినల్ కోడ్ 1860గా ఉండేదని, న్యూ క్రిమినల్ లా, భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అదీహినియం 2023, భారతీయ న్యాయ శాఖ కొత్త చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. 2024 జులై 1 నుంచి ఆములలోకి రావడం జరుగుతుం దని తెలిపారు. నూతన చట్టాలపై జిల్లా న్యాయధికారులు పూర్తి అవగాహన పెంచుకొ ని అందుకు అనుగుణంగా తీర్పులు ఇవ్వలని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని న్యాధికారులకు సూచించారు. ప్రాసిక్యూషన్, బెయిల్, వాయి దాలు, పరిహారం సంబంధించిన సంస్కరణ లపై రిసోర్స్ పర్సన్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా న్యాయధికారులకు వివరించడం జరుగుతుందన్నారు. జిల్లా న్యాయధికారులు రిసోర్స్ పర్సన్స్ న్యూ క్రిమినల్ లా పై ఉండే సందేహాలను ఇంటరాక్షన్ ద్వారా తెలుసుకున్నారు.



చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా సుమిత్ కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా నూతన కలెక్టర్‌గా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న సుమిత్‌కుమార్ బదిలీపై చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. చిత్తూరు జిల్లాలో కలెక్టర్‌గా పనిచేస్తున్న షన్మోహన్‌ను కాకినాడ కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరంలో కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజల వద్ద నుంచి అందిన ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు పార్లమెంటు సభ్యులు ప్రసాద్ రావుని సీఎం చంద్రబాబు పార్ల మెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక చేశారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలోని కేంద్ర కా ర్యాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరి గిన టీడీపీ పార్లమెంటరీ సమావేశంలో ప్రసాద్ రావు ఎంపిక జరిగింది. ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు.. సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం ప్రసాదరావు సహచర పార్లమెంటు సభ్యు లతో కలిసి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం'



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం అని యూటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా యుటిఎఫ్ ఆఫీస్ బేరర్ల సమావేశం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర నాయుడు అధ్యక్షతన ఆదివారం యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ పాల్గొని మాట్లాడుతూ జీఓ నెం:117 రద్దు చేయాలనీ, పాఠశాలల విలీనం నిలుపుదల చేయాలి, ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సత్వరమే చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ సంఘాలతో, మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి అసంసంబద్ధ, వివాదాస్పద ఉత్తర్వులు నిలుపుదల చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణి గండన్ మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పిస్తూ కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు పి.సుధాకర్ రెడ్డి, పిఆర్ మునిరత్నం, కె.ప్రసన్నకుమార్, సిపి ప్రకాష్, ఎస్‌పి బాషా, ఏ.కృష్ణ మూర్తి, కే.రెడ్డప్ప నాయుడు, కె.సరిత, ఎం.పార్ధ సారథి, పంటపల్లి సురేష్, కె.గణేష్ కుమార్, పిసి బాబు, సాధన్ కుమార్, వంశీ కృష్ణ, రవీంద్ర బాబు, బాలాజీ పాల్గొన్నారు.


నిరాశ్రయులకు బ్యాంకు పాస్ పుస్తకాలు పంపిణీ



పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సంస్థ అధ్యక్షులు


ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని మెప్మా, నగరపాలక సంస్థ సహకారంతో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న రెండవ నిరాశ్రయుల వసతి గృహం గిరింపేటలో సంస్థ అధ్యక్షులు జోసెఫ్ రాజు నిరాశ్రయులకు పొదుపు ఆర్థిక ఎదుగుదలకు ఉచితంగా ఇండియన్ బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోసెఫ్ రాజ్ మాట్లాడుతూ నిరాశ్రయులకు ప్రభుత్వ పథకాలు పొదుపు, ఆర్థిక ఎదుగుదలకు ఈ బ్యాంకు పాస్ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ బ్యాంక్ అకౌంట్ వల్ల ప్రభుత్వ పథకాలకు పెన్షన్లు, ఇతర ఆర్థిక అవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీరికి బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడానికి సహకారం అందించిన ఇండియన్ బ్యాంక్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రమీల, ఇంద్రాణి, రఘుపతి, శేఖర్ పాల్గొన్నారు.

ఏనుగు దాడిలో వ్యక్తి మృతి



ప్రజాశక్తి- చిత్తూరుడెస్క్: ఏనుగు దాడిలో గుర్తు తెలియని వ్యక్తి మరణించిన సంఘటన చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. సిఐ లక్ష్మయ్య తెలిపిన సమాచారం మేరకు శనివారం రాత్రి గుర్తు తెలీని వ్యక్తి మొగిలి ఘాట్ వద్ద నడుచుకుంటూ వస్తుండగా పరిసరాల్లోని ఏనుగు దాడి చేసి చంపినట్లు ఆనవాళ్లు ఉన్నాయని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మరణించిన వ్యక్తిని గుర్తించిన వారు బంగారుపాళ్యం పోలీసు స్టేషన్‌లో కానీ, 919440796736 నంబరును సంప్రదించాలని సిఐ తెలిపారు.

తేనెటీగల దాడిలో గాయపడిన వృద్ధుడు మృతి



నరసింహారెడ్డి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి- వెదురుకుప్పం: తేనెటీగల దాడిలో గాయ పడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మరణించిన సంఘటన చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం తిరుమల య్యపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 14వ తేదీన బండి నరసింహారెడ్డి (93) గ్రామసరిహద్దులోని అక్కగార్లు (గ్రామదేవత)కు పూజలు హఠాత్తుగా చేస్తుండగా తేనెటీగలు దాడి చేశాయి. దీంతో నరసింహారెడ్డి కుమారుడు బోరుమండి భాస్కర్‌రెడ్డి ఆయన్ను చికిత్స నిమిత్తం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించినట్లు తెలిపారు.

ఇదేందయ్యా.. ఇది.. భోజనంలో జెర్రి..



- హోటల్స్, రెస్టారెంట్స్‌లో కుళ్లిన కూరగాయలు
- ఆహారంలో జెర్రులు, బొద్దికంలు, బల్లులు
- తూతూ మంత్రంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు
- లాభార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం



ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

తిరుమల, తిరుపతి యాత్రాస్థలం కావడంతో రోజూ వేలాది మంది భక్తులు, యాత్రికులు వస్తుంటారు. వారు నాణ్యమైన మంచి భోజనం చేద్దాం అనుకుంటే కుళ్లిపోయిన కూరగాయలు, పురుగులున్న వంకాయలు, కాలం చెల్లిన మసాల, బొద్దింకలు, జెర్రిలు, బల్లులు పడి ఆహారాన్ని అందించి వారి ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు హోటల్స్ యజమానులు.

తిరుపతి నగరంలో శుభ్రమైన, నాణ్యమైన ఆహారం దొరక్క కల్తీ ఆహారం తింటూ నిత్యం యాత్రికులు ఆసుపత్రి పాలవుతున్నారు. విహారానికో.. దేవున్ని చూడటానికో వచ్చే వారు ఇక్కడి తిండి తిని ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. దీనికి కారణం మున్సిపల్ ఆరోగ్యశాఖతోపాటు ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు లేకపోవడం. ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు అనుమానం కలిగిన హోటల్ రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ తిరుపతిలో అలా జరగడం లేదు. కొన్ని హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ముఖ్యంగా మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి రెగ్యులర్ అధికారి లేకపోవడం ఈసమస్యకు ఓ కారణమని చెప్పవచ్చు. ఉన్నవారు డిప్యూటేషన్ మీదుగా వైద్య ఆరోగ్యశాఖ నుంచి వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. రెండు సంవత్సరాల తర్వాత ఆరోగ్యశాఖ అధికారి మాతృశాఖకు వెళ్లి పోవాల్సి ఉంటుంది.

జిల్లాలో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఒక్కరే ఉంటారు. జిల్లా మొత్తం హోటల్లో పాస్పోర్ట్ సెంటర్లు తనిఖీలు చేయాలంటే సిబ్బంది లేక అరకొర తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు ఫుడ్ ఇన్స్పెక్టర్. గత 20 సంవత్సరాల క్రితం మున్సిపాలిటీలో రెగ్యులర్ ఆరోగ్య అధికారి ఉండేవారు.. కానీ ఇప్పుడు డిప్యూటేషన్ మీద రావడం వల్ల హోటల్స్, పాస్ట్‌ఫుడ్ సెంటర్లులో తనిఖీ చేసే అధికారం ఉండడం లేదు. హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఫిర్యాదులు వస్తే తప్ప తనిఖీలు చేసే అధికారం వారికి లేదు.. కేవలం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్స్పెక్టర్లకు మాత్రేమ తనిఖీ చేసే అధికారం ఉంది. దీనికి తోడు తిరుపతిలో హోటల్స్, పాస్ట్‌ఫుడ్ సెంటర్లు తనిఖీ చేయాలంటే ప్రజాప్రతినిధుల అనుమతి లేనిదే తనిఖీలు చేసే ధైర్యం వారికి లేదనే చెప్పాలి..

తిరుమల బైపాస్‌రోడ్డులోని పిఎస్4 హోటల్‌కు నాలుగు రోజుల క్రితం భోజనం చేసేందుకు వచ్చిన ఓ యువకుడికి చేదు అనుభవం ఎదురైంది. హోటల్ సిబ్బంది వడ్డించిన భోజనంలో ఓవింత ఆకారం కనిపించింది. నిశితంగా పరిశీలించగా బాగా రోస్ట్ అయిన జెర్రిగా గుర్తించాడు. దీంతో ఇదేంటని ప్రశ్నించిన అతనిపై హోటల్ సిబ్బంది దాడికి దిగారు. ఒళ్లు మండిన సదరు యువకుడు ఫొటోలు వీడియోలు తీసి.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఇంత జరిగినా మున్సిపల్ ఆరోగ్యశాఖ ఫుడ్ ఇన్స్పెక్టర్లు తనిఖీ చేసి ఎటువంటి చర్యలు తీసుకోకుండా నోటీసు మాత్రమే ఇచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో టీఎస్ 4 హోటల్ వద్ద ధర్నా చేయడంతో పిఎస్4 హోటల్‌ను సీజ్ చేయడం జరిగింది.

బొద్దింకలు, బల్లుతో కూడిన ఆహారం

తిరుపతిలో కుళ్ళిపోయిన ఆహారమే యాత్రికులకు, వినియోగదారులకు అందిస్తున్నారు. ఆహారం వేడివేడిగా ఉండటం వల్ల కుళ్ళినవాసన అందులో కనపడదు. దాని ప్రభావం తర్వాత ఆరోగ్యంపై చూపించడంతో ఫుడ్ పాయిజన్ వల్లే తమ ఆరోగ్యం దెబ్బతినేని భావించేవారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, తిరుమల బైపాస్ రోడ్డు ఎక్కువగా హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఉన్నాయి. గతంలో తిరుపతి రైల్వేస్టేషన్‌లో కుళ్ళిపోయిన ఆహారం తినడం వల్ల ఓ యాత్రికుడు వాంతులు విరేచనం చేసుకుని రుయా ఆసుపత్రిలో అస్వస్థకు గురైన సందర్భాలున్నాయి. గత ఏడాది ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఓ హోటల్లో భోజనం చేసిన యాత్రికుడు అక్కడికక్కడే వాంతులతో ఆసుపత్రికి పాలైన సందర్భాల్లో ఉన్నాయి. ఎనిమిది నెలల క్రితం టీవీఎస్ షోరూం సమీపంలో హోటల్లో భోజనం చేసిన వినియోగదారులు దాదాపు 25 మంది అస్వస్థకు గురయ్యారు. రుయా హాస్పిటల్‌తో వారికి ఫుడ్ పాయిజన్ జరిగిందని నిర్ధారించారు. తర్వాత హోటల్ యాజమాని గుట్టుచప్పుడు కాకుండా ఎవరికి ఫిర్యాదు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాడు.

పాడైన చట్నీ సాంబార్..

నగరంలో కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో రెండు మూడు రోజులు నిల్వ ఉంచి నా చట్నీ సాంబార్‌ను ఫ్రిజ్లో పెట్టి ఇడ్లీ, దోశలకు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే చికెన్, మటన్, రొయ్యలు పదిరోజులు పాటు నిల్వ ఉంచి హోటల్‌కు వచ్చే యాత్రికులకు ఇవ్వడం వల్ల వాళ్ళు అనారోగ్యానికి గురవుతున్నారు. వారు ఎవరికి ఫిర్యాదుచేయాలో తెలీక చాలామంది యాత్రికులు ఫిర్యాదు చేయకుండా వారి స్వస్థలాలకు వెళ్లిపోతున్నారు. తిరుపతిలో నిత్యం ఫుడ్‌పాయిజన్ జరుగుతున్నప్పటికీ కూడా వారిపై చర్యలు నామంమాత్రం గానే ఉంటున్నాయి. కేవలం ఫైన్లు, నోటీసులకే పరిమితం అవుతున్నారు అధికారులు. పిఎస్ 4 హోటల్ సీజ్ చేయడని కూడా ఫుడ్‌ఇన్స్పెక్టర్ ఒక దశలో వెనక్కు తగ్గి తర్వాత సీజ్ చేయడం జరిగింది.

అయితే ఆ హోటల్ యాజమాన్యం రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని తిరిగి హోటల్‌ను తెరిపించుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కొంతమంది హోటల్ యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా లాభార్జనే ధ్యేయంగా ఫుడ్‌పాయిజన్ కలిగిన ఆహారాన్ని ప్రజలకు అందించడం వల్ల వాళ్లు దీర్ఘకాలిక రోగాలు కూడా గురయ్యే ప్రమాదాలు ఉన్నాయి. ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ నిత్యం తనిఖీలు నిర్వహించి ప్రజలకు, యాత్రికులకు ఆరోగ్యవంతమైన ఆహారం అందించేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉంది.

గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 6, 7, 8, 9 ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పాఠశాల కన్వీనర్ జయభారతి తెలిపారు. ప్రవేశం కోసం ఈనెల 27వ తేదీ ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు. ఇందుకోసం చిత్తూరు గురుకుల పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

తాగునీరు, పారిశుద్ధ్యంపై సమీక్ష

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, మహిళా కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఐసిడిఎస్ సిబ్బందికి సోమవారం తన కార్యాలయంలో సమీక్షా సమవేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు మందిరంలో ఉదయం 10గంటలకు సమావేశం ప్రారంభమవు తుందన్నారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యంపై చర్యలకు సంబంధించి సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా..

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- తిరుపతిసిటీ, తిరుపతి టౌన్ : ఆర్యవైశ్యులకు అండగా వుంటానని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి ఆయన సతీమణి సత్యవతిలను ఆర్యవైశ్య సంఘం నగర కమిటీ ఆదివారం సత్కరించింది. రెండేళ్ల కాలంలో సంఘం నిర్వహించిన సేవాకార్యక్రమాలను అధ్యక్షులు నరసింహులు వివరించారు. జనసేన గెలుపు ఆర్యవైశ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించి గెలుపులో తమవంతు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. తిరుమల శ్రీవారి దర్శనం ప్రతినెలా రెండవ మంగళవారం స్థానికులకు కల్పించాలని కోరారు. ఎన్నికల్లో జనసేన గెలుపుకు కృషి చేసిన వారితో పాటు ఐదుగురిని సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యలకు తమకు మధ్య కుటుంబ బంధం ఉందని చెప్పారు. కష్టపడి వ్యాపారం చేయడమే కాక సంపాదించిన సొమ్ములో కొంత దానం చేయగల గుణం ఒక్క ఆర్యవైశ్యులకే చెల్లిందని కొనియాడారు. ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులతోపాటు ప్రత్యక్ష ఎన్నికల్లోనూ సీట్లు ఇవ్వడమే కాకా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. సంఘం తిరుపతి నగర కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి హేమ చంద్రకుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు వికాష్, చిత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ద్వారక, జనసేన నాయకులు వూసా మాధవరావు, వంశీ, నవీన్ పాల్గొన్నారు.

అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

- ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ శ్రేణులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన విజయం ప్రతి ఒక్కరి కృషి అని ప్రతి ఒక్కరికి కృతజ్ఞుడిని, అందరూ సమిష్టిగా కృషి చేసి నియోజకవర్గంలో



ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ప్రజా సమస్యలను పరిష్కరిద్దామని సూచించారు. కార్యక్రమంలో నాయకులు జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, సూరి రెడ్డి, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ భవన నిర్మాణానికి సహకరించండి

మండల దస్తావేజు లేఖర్ల అధ్యక్షులు బుసా నాగరాజ గౌడు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: రిజిస్ట్రేషన్ భవనానికి సహకరించాలని మండల దస్తావేజు లేకర్ల సంఘ అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్ అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గౌడ్‌ను తాడేపల్లిలో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారుపాళ్యం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం గత 45 ఏళ్లుగా అద్దె భవనంలో ఉందన్నారు. శాశ్వత భవనం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసి కార్యాలయ సొంత భవనంలోకి మారే విధంగా చూడాలని విన్నవించారు. అందుకు సానుకూలంగా



స్పందించి ప్రతిపాదనలో సిద్ధం చేసి స్థానికంగా ఉన్న నాయకులు పంపాలని పంపిన వెంటనే మంజూరుకు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జయప్రకాష్ గౌడ్, కొత్తపల్లి రెడ్డప్ప గౌడ్, లేబాకుల మురళి గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు రమేష్, రాజ మాణిక్యంగౌడ్, హేమచంద్ర, బాలక్రిష్ణ, రెడ్డి ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

చీటీ డబ్బులు అడిగినందుకు దాడి

- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని 89 పెద్దూరు గ్రామంలో చీటీ డబ్బులు అడిగినందుకు దాడి చేసి గాయపరిచారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. 89 పెద్దూరు గ్రామానికి చెందిన జీవన్(29) మరో 20మంది సభ్యులతో కలిసి చీటీ వేసుకున్నారు. చీటీ చివరి నెల కావడంతో మణి చీటీ కట్టలేదని శనివారం



సాయ ంత్రం వెళ్లి డబ్బులు అడగగా మణి, అతని అనుచరులు సూర్య, కిరణ్‌లు జీవన్‌పై దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఫిర్యాదులో భాదితుడు పోలీసులను కోరాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో పకడ్బందీగా డయేరియా నియంత్రణ చర్యలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: "స్టాప్ డయేరియా క్యాంపెయిన్ -2024" కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలో డయేరియా నియంత్రణ కార్యక్రమాలను నిర్వహించడానికి నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ పరిధిలో డయేరియా నియంత్రణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా సహాయ కమిషనర్, ఆర్వో, ఎంఈ, సీడీపీవో, ఎంహెచ్వో, ఎంఈవో, సీఎంఎం అధికారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి వారు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేశారు. టాస్క్‌ఫోర్స్



అరుణ, కమిషనర్

కమిటీలోని అధికారులు వారికి అప్పగించిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించడంతో పాటు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఎంఈ: నీటి సరఫరా పర్యవేక్షణ, నీటి నాణ్యత కోసం ఆర్సీహెచ్, ఈకోలై పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించడం, లీకేజీల నివారించడం.

సీడీపీవో: అంగన్వాడీల పర్యవేక్షణ, మూడేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడడం, గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడి వర్కర్లతో సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.

ఎంహెచ్వో: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, డ్రైనేజీల్లో పూడిక తీయడం, ఫాగింగ్, స్ప్రింగ్, దోమలు, కీటకాల

అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణ కోసం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం.

ఎంఈవో: పాఠశాలలో విద్యార్థులకు చేతులు కడిగే కార్యక్రమాలు నిర్వహించడం, భోజనాలకు ముందు చేతులు కడిగేలా అవగాహన కల్పించడం, పాఠశాలల్లో డయేరియా నియంత్రణ, ఓఆర్ఎస్, జింక్ వినియోగంపై వకృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించడం.

సీఎంఎం: స్వయం సహాయక సంఘాల గ్రూపులతో సమన్వయం చేసుకొని వార్డు సచివాలయాలు, రాత్రి వసతి కేంద్రాలు, హోటల్స్ ఇతర ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.

సహాయ కమిషనర్, ఆర్వో: డయేరియా నియంత్రణ కార్యక్రమాలను అన్ని వార్డుల్లో పకడ్బందీగా నిర్వహించడం, కార్యక్రమాలను రోజువారిగా పర్యవేక్షించాలి.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు నియోజకవర్గ సమస్యలపై పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హౌసింగ్, ఐసీ డీఎస్ అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటిదాకా మంజూరైన గృహాలు, వివిధ దశల్లో ఆగిన గృహాల పరిస్థితి తదితర అంశాలను మండలాల వారీగా ఆయన అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన బిల్లులు, అందని లబ్ధిదారులకు భవిష్యత్‌లో పేదలను ఏవిధమైన చర్యలతో ఆదుకోగలమనే అంశంపై వారితో సుధీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ పద్మనాభం, డిఈ రమేష్ రెడ్డి, ఏఈలు వెంకటరాజు, చంద్రరెడ్డి, స్వామిదాసు, వెంకటేష్ సిబ్బంది ఉన్నారు. ఇక అదేవిధంగా పలమనేరు ఐసీడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అధికారులతో నిర్వహించన సమీక్షలో ఆయన దృష్టికొచ్చిన పలు



అంగన్వాడీ కేంద్రాల సమస్యలపై సిడిపీవో ఇందిరా ప్రియదర్శినిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు గీతమ్మ, సరదా, నజ్మ, సునీత, ద్రాక్షయాని అదేవిధంగా అంగన్వాడీ సంఘ నాయకులు జ్యోతి, వెంకటరత్నమ్మ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకి సత్కారం

అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అనుబంధం నాయకులు ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు, యోగేష్ బాబు, వెంకటరత్న, లక్ష్మీదేవి, నాగభూషణమ్మ, శకుంతల ఇర్షద్, కళావతి ఫరీదా, మంజూభార్గవి ఉమ, సుమ, అనుపమ, నాగవేణి పాల్గొన్నారు.


కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పలమనేరు పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి శిబిరానికి మంచి స్పందన లభించింది. పలమనేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్తూరు మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ పనిచేస్తుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. పేదలకు సేవ చేయడంలో కలిగే ఆత్మ సంతృప్తి ఆ అనుభూతి చెప్పలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పలమనేరులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయించాలని లయన్స్ సభ్యులు కోరగా తన వంతు సహకారం అందిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో 20శాతం కేటాయించాలి

- జిల్లా పార్లమెంట్ టిడిపి ఈడిగ బీసీ సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజు గౌడ్

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: కల్లుగీత కార్మికులకు నూతనంగా ప్రవేశపెట్టబోయే మద్యం దుకాణాల్లో 20శాతం మద్యం షాపులను కేటాయించాలని జిల్లా పార్లమెంట్ టిడిపి సాధికార సమితి అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్ కోరారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భ గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్రను విజయవాడ వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్పోరేషన్ ద్వారా కల్లుగీత కార్మికులకు తెలుగుదేశం మేనిఫెస్టోలో ఉంచిన విధంగా 20శాతం మద్యం దుకాణాలను మంజూరు చేయాలని కల్లుగీత కార్మికులను ఆదుకున్న వారు అవుతారని గతంలో కల్లు గీత కార్మికులకు పింఛన్ల మంజూరు చేయడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర వహించిందన్నారు. మేనిఫెస్టోలో ఉంచిన అంశాన్ని అమలు చేసి కల్లుగీత కార్మికులను ఆదుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ తాత జయప్రకాష్ గౌడ్, నియోజకవర్గం టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి సభ్యులు కొత్తపల్లి రెడ్డప్ప గౌడ్, జిల్లా ఈడిగ గౌడ్ యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళి గౌడ్, మండల తెలుగు నాడు గీతకార్మిక సంఘం అధ్యక్షులు శ్యామల రాజమాణిక్యం గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు రమేష్, తిరుపతి గౌడ్ సంఘం నాయకుడు గుండ్రాతి రెడ్డి, ప్రకాష్ గౌడ్, నాయకులు హేమచంద్ర, బాలక్రిష్ణ పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకం



ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం కలిశారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారిని గుర్తించి వారికి నగదు బహూకరించి, ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందించారు. అదేవిధంగా పాఠశాలకు 15కుర్చీలు వితరణ చేశారు. 1986 -87సంవత్సరం అక్కడి పాఠశాలలో పదవ తరగతి చదివి చిన్ననాటి చదువులు, పాఠాలు, ఆటలు, ఉపాధ్యాయులతో కలయికలు గుర్తు చేసుకున్నారు. 38ఏళ్ళ అనంతరం తాము చదువుకున్న పాఠశాలను గుర్తుచేసుకుని అందుబాటులో ఉన్న అప్పటి సహచర విద్యార్థులను కలుసుకోవటం ఆనంద దాయకమని వారు పేర్కొన్నారు. అప్పటి తమ గురువు చంద్రశేఖర్ రెడ్డి ద్వారా బహుమతులు, నగదును పాఠశాలలోని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జ్ఞాన సుందరం, సోమశేఖర్ రెడ్డి, సంజయ్ కుమార్, ఆది మోహన్ రెడ్డి, మహాదేవరావు, జయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

నా దాహం తీర్చండి

- అధికారులను వేడుకుంటున్న శుద్ధ జల కేంద్రం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల శివాలయం ఎదురుగా ఉన్న శుద్ధ జల కేంద్రం నెల రోజులుగా మూతపడి ప్రజలకు శుద్ధ జలం అందకుండా పోతుంది. ఎంపీ నిధులతో నిర్మించిన శుద్ధ జల కేంద్రం నిర్మించిన నాటి నుంచి ఏదో ఒక సమస్యతో ఏక సంఖ్య రోజులు కూడా పనిచేసిన దాఖలాలు లేవు. శుద్ధ జలానికి నీటిని అందించే బోరు మోటారు నిత్యం మరమ్మతులకు గురికావడం కారణంగా శుద్ధ జలానికి నీరు అందక మూతపడుతూ వస్తోంది. బోరు మోటారు సిద్ధం చేసి నీటిని శుద్ధ చేయడానికి పంపిణీ చేసిన శుద్ధ జల కేంద్రంలోని యంత్రాలు మరమ్మతులకు గురై ప్రజలకు శుద్ధ జలం అందే పరిస్థితి కరువు అవుతోంది. మండల కేంద్రంలో నిత్యం ప్రజలకు అవసరమయ్యే శుద్ధ జలం



మూతపడిన శుద్ధ జల కేంద్రం

పంపిణీలో అధికారుల అలసత్వం కారణంగా ప్రజలు శుద్ధ జలం త్రాగలేని పరిస్థితి ఏర్పడుతోంది. నాణ్యమైన బోరు మోటారు, శుద్ధ జల కేంద్రంలోని యంత్రాలను పూర్తిస్థాయిలో మరమ్మతు చేసి ప్రజలకు దాహార్తిని తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్‌లపై చర్యలు తీసుకోవాలి



ప్రజాశక్తి - క్యాంపస్ : నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని హోం మంత్రి వంగలపూడి అనితనికి టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక కొత్త

హోంమంత్రికి టిఎన్ఎస్ఎఫ్ వినతి

బెట్టింగ్, సెబి అనుమతి లేని బైనరీ ట్రేడింగ్, మల్టీ లెవెల్ మార్కెటింగ్ యాప్స్ యువతను, నిరుద్యోగులను సులభ మార్గంలో డబ్బులు సంపాదించుకోవచ్చని మభ్యపెట్టి వారి దగ్గర నుండి వేల నుండి లక్షలాది రూపాయల పెట్టుబడి రూపంలో డిపాజిట్లు చేయించుకుని పెద్ద మొత్తంలో ఇలాంటి పెట్టుబడులు మొత్తం పోగేసుకున్న తర్వాత ఈ యాప్ లన్నీ కూడా ఆఫ్‌లైన్‌లోకి వెళ్లిపోతున్నాయన్నారు. ఇలాంటి బోగస్ అప్లికేషన్లు, వెబ్‌సైట్‌ల నిర్వాహకులు, ప్రమోట్ చేస్తున్న ఇన్ఫ్లుయెన్సర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీస్ శాఖలో ఇలాంటి అప్లికేషన్లు, నకిలీ వెబ్‌సైట్లను మన రాష్ట్రంలో నియంత్రించడానికి నూతన శాఖను ఏర్పాటు చేసే అంశంపై పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

డ్రైనేజీలపై దుకాణాలు నిర్మించొద్దు..



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో డ్రైనేజీలపై ఎలాంటి దుకాణాలు నిర్మించ వద్దని అలా నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి హెచ్చరించారు. స్థానిక కార్వేటినగరం రోడ్డులోని పలువ చోట్ల డ్రైయినేజీలపై నిర్మించిన భవన నిర్మాణాలను, ట్రాఫిక్‌కు అడ్డంగా వున్న దుకాణాలను ఆదివారం తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక కార్వేటినగరం రోడ్డులో మురుగునీరు, వర్షపు నీరు వెళ్లేందుకు ఎలాంటి పారుదల లేక అక్కడే నీరు నిల్వ ఉండడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని పురపాలక సంఘం గుర్తించిందన్నారు. సభలో తీర్మానం మేరకు ఈ సమస్య పరిష్కారానికి రూ. 8 లక్షలు మంజూరు చేశామని, ఈ కాలువ పనులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేశారన్నారు. ఈ నేపథ్యంలో కాలువపై ఆక్రమంగా భవన నిర్మాణాలు నిర్మించ వద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు. అక్రమంగా నిర్మించిన దుకాణాలను తొలగిం చారు. ఆటో డ్రైవర్‌లు రోడ్డు పై ట్రాఫిక్ కు అంతరా యం కలిగిం చే విధంగా ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేయ కూడదని తెలిపారు. పట్టణ జనాభా రోజు రోజుకూ పెరిగిపోవడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికమవు తోందన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా పుత్తూరు డిఎస్‌పి సహకరంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ సిబ్బందులు పోలీస్ శాఖ పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగునీటి ప్రవాహం

- వాహన చోదకులకు, పాదచారులకు తప్పని తిప్పలు
- దుర్వాసనతో ఇబ్బందిపడుతున్న దళితవాడ ప్రజలు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ దళితవాడ సమీపంలో సోమల-నంజంపేట ప్రధాన రహదారిపై రోడ్డు పక్కనే ఉన్న మురుగునీటి కాలువ నిండి రోడ్డుపై



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

ప్రవహిస్తోంది. ఈ కారణంతో వాహన చోదకులు పాదచారులకు తీవ్ర ఇబ్బందిగా మారుతుంది. మురుగునీరు నిండి రోడ్డుపై ప్రవహిస్తూ ఉండడంతో దళితవాడ ప్రజలకు దుర్వాసనతో పాటు రోగాలు ప్రభలే అవకాశం ఉందని భయాందోళనలకు గురవుతున్నారు. మురుగు నీరు ప్రవహిస్తున్నది ఆర్అండ్‌బి రహదారిపై కాబట్టి వారి మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో కల్వర్టు నిర్మించి మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా చూడాల్సిన అవసరం ఉందని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కాగా మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఉండడం మురుగునీటి కాలువ నిండిపోవడం కారణంగా దోమలు, ఈగలు ప్రబలి గ్రామస్తులు రోగాల బారిన పడే అవకాశం ఉందని అక్కడి ప్రజలంటున్నారు. వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టాలని మురుగునీరు నిల్వ లేకుండా సజావుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని దళితవాడ ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఉద్యోగికీ విరమణ తప్పదు

- ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వినాయక

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినాయక అన్నారు. ఆదివారం బంగారుపాళ్యం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుల్ మణి పదవి విరమణ సన్మాన కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వినాయక మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు మరవలేనివని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థులకు చేసిన సహాయ సహకారాలు గుర్తు చేశా అన్ని వృత్తుల కల్లా ఉపాధ్యాయు వృత్తిపవిత్రమైనదన్నారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని 40సంవత్సరాలు వివిధ పాఠశాలలో అంకితభావంతో పనిచేయడం భావితరాల భవిష్యత్తుకు పునాది వంటిదని ఇక పదవి విరమణ అనంతరం కూడా సేవ చేయనున్నట్టు



తెలపడం గొప్ప విషయం అన్నారు. సన్మాన గ్రహీత అరుణ్ మనీ మాట్లాడుతూ తన సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయ బృందము బంధుమిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు మోహన్, వేణుగోపాల్ రెడ్డి, విశ్రాంతి ఎంఈఓ చంద్రన్న , ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరు మురళి, జిల్లా గౌరవ అధ్యక్షులు తోటి మునిరత్నం, యుటిఎఫ్ జిల్లా నాయకులు ధనుంజయ రాజు, ఎస్‌టియు మండల నాయకులు లక్ష్మీపతి, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాముల వారి రథోత్సవం

- పాల్గొన్న సీకే బాబు, ఎమ్మెల్యే మురళిమోహన్



ప్రజాశక్తి-తవణంపల్లి: మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవానికి ఉభయదారులుగా కృష్ణమూర్తి నాయుడు వ్యవహరించారు. ఆయన ఆహ్వానం మేరకు ఆదివారం చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే.బాబు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళిమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

బడి ఈడు పిల్లలను బడికి పంపాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: బడి బయట వున్న బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ఎంఈవోలు బి తిరుమల రాజు, ఎం బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. 'నేను బడికి పోతా' కార్యక్రమం కేబీఆర్ పురంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని హెబిటేషన్‌లలో క్యాంపెయిన్ నిర్వహించి వంద శాతం నమోదు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి పాఠశాలలో నమోదు కాని విద్యార్థులను గుర్తించి, స్టూడెంట్స్ డ్రాప్ అవుట్ రేటు తగ్గించడం, విద్య పట్ల అవగాహన, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేబీఆర్ పురం పరిధిలోని గ్రామాలలో పర్యటించి విద్యార్థులందరూ పాఠశాలల్లోనే ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓలు, కేబీఆర్‌పురం ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయులు, సి ఆర్ఎంటిఎస్ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణం లోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలో భాగంగా స్వామి అమ్మవార్లకు విశేషాలంకరణ ఏర్పాటు చేసి హోమం నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో భక్తుల గోవింద నామ స్మరణతో పట్టణ పురవీధుల్లో రథోత్సవం ఘనంగా సాగింది. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దినకరన్ మృతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: గుండె పోటుతో మృతి చెందిన టిడిపి సీనియర్ నేత దినకరన్ భౌతిక కాయా నికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం నివాళి అర్పిం చారు. నాగలాపురం మండ లం వెళ్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నేత ఏ దినకరన్ కు శనివారం రాత్రి ఇంటి వద్ద గుండె పోటు వచ్చింది.చికిత్స నిమిత్తం బంధువులు వెంటనే చెన్నై లోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే దినకరన్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం ఉదయం నాగలాపురం మండలం వెల్లూరు గ్రామానికి చేరుకొని దినకరన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

గుడిమల్లం ఆలయంలో ఎక్సైజ్ సీఐ

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఎర్రగుంట్ల ఎక్సైజ్ సీఐ లీలా కుమారి ఆదివారం ఏర్పేడు మండలం గుడిమల్లం పరమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి, స్వామి, అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పాపానాయుడు పేట టీడీపీ నేత మేకల తూరు రవి కుమార్, శివ వారికి దర్శన ఏర్పాట్లు చేశారు. అర్చకుడు పవన్ సాయి, లలితమ్మ తీర్థ ప్రసాదాలు అందించారు.

మహిళా, యోగి వేమన వర్సిటీల అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకు, యోగి వేమన యూనివర్సిటీ కడపతో అవగాహన ఒప్పందం జరిగింది. ఈఅవగాహన ఒప్పందం పైన ఇరువర్సిటీల రిజిస్ట్రార్లు ఆచార్య ఎన్.రజిని, ఆచార్య వై.వెంకట సుబ్బయ్య మహిళా వర్సిటీ వైస్‌ఛాన్సర్ ప్రొఫెసర్ డి.భారతి సమక్షంలో అవగాహన ఒప్పందంపైన సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా యోగివేమన యూనివర్సిటీ నుండి ఐటీ సర్వీసెస్ సహకారం పొందనున్నారని ఉపకులపతి ఆచార్య డి.భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల మధ్య అకాడమిక్ అంశాలు, పరిశోధన ప్రాజెక్టులు వంటి అంశాలలో పరస్పర సహకారంతో వర్సిటీల అభివృద్ధికి సాధ్యమవుతుందని అన్నారు. తద్వారా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో వినూత్న పరిశోధనలు బయటికి తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు.